# ఆలోచించండి..ఆగం కావద్దు

**ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేశ్**

కంటోన్మెంట్/బొల్లారం, నవంబర్ 24: కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత గెలుపు తథ్యమని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం ఎబెల్, సంకి రవీందర్‌లు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్‌లో కార్ఖానాలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత క్యాంపు కార్యాలయంలో ఆమెకు మద్దతు ప్రకటిస్తూ వికాస్ మంచ్ ప్రతినిధులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభు గుప్తా, దేవేందర్, ఫణీ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది**

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి,సంక్షేమంలో అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్ అన్నారు. తిరుమలగిరి ఓల్డ్ ,న్యూ గాంధీ నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యాం కుమార్ తో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ.. లాస్య నందిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్య నారాయణ గౌడ్,మార్టిన్, అమర్,జీవకన్,వినయ్,సురేందర్,శ్రీనివాస్,యశ్వంత్ కుమార్,మేరీ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్న అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్


బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతు పలుకుతూ వికాస్ మంచ్ ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

**పథకాలను చూసి ఆదరించండి**

బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆదరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ అన్నారు. ఆరో వార్డు లోని సిఖ్‌విలేజ్‌లోని చందులాల్ బౌలి, గురుద్వార ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మక్బూల్, మన్‌దీప్, అనిత, మహేశ్, జైరామ్, కృష్ణ, విశ్వనాథ్, మల్లేష్, గోవింద్, నటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


రసూల్‌పురా గన్‌బజార్‌లోని మసీద్ వద్ద ..బీఆర్ఎస్ ప్రచారం


గురుద్వార్ వద్ద బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం

**లాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచార సిత్రాలు**


బొల్లారం: తిరుమలగిరి గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, తదితరులు


బొల్లారం: గాంధీనగర్‌లో మహిళకు మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్,బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యాం కుమార్


మారేడ్‌పల్లి: అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నారాయణ తదితరులు

**బుల్లెట్టు బండెక్కి ప్రచారం..**



బంజారాహిల్స్,నవంబర్ 24: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్‌లోని బీఎస్ మక్తాలో పర్యటించిన ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ఇలా బుల్లెట్ బండిపై ఎక్కి ఇరుకైన వీధులగుండా ముందుకు సాగారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్


ప్రచారంలో పాల్గొన్న నాగరాజు, రాజు యాదవ్


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి

# మరోసారి అవకాశమివ్వండి


ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్,నవంబర్ 24: ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం అన్ని డివిజన్లలో శుక్రవారం ప్రార్థనలు ముగిసిన తర్వాత మజీదుల బయట బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం చేశారు.

**మహిళలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం..**

బంజారాహిల్స్,నవంబర్ 24: మహిళలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం కల్పించడంతో పాటు అనేక పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి కోరారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్, సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ


ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న భార్య అనిత, మహిళా నేతలు

బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని నాయుడునగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ కవితారెడ్డి,మాజీ కార్పొరేటర్ భారతీనాయక్. డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి తదితరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు.

**సమస్యలు లేని నగరంగా హైదరాబాద్..**

బంజారాహిల్స్,నవంబర్ 24: తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ సమస్యలు లేని నగరంగా మారిందని, వేరే పార్టీలకు ఓటేసి సమస్యలు కొని తెచ్చుకోవడం ఎందుకనే భావనలో విద్యావంతులు ఉన్నారని ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలంటూ శుక్రవారం ఫిలింనగర్‌లో కాజా సూర్యనారాయణ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు ఆదిశేషగిరిరావు, నిర్మాతలు రామారావు, శానం నాగ అశోక్‌కుమార్, ఏడిద శ్రీరామ్, కట్టా రాంబాబుతో పాటు సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని వారిని కోరారు. సినీనటుడు బాలాజీ, సొసైటీ సభ్యులు బాలరాజు, జూబ్లీహిల్స్ సొసైటీ మాజీ కార్యదర్శి హనుమంతరావు పాల్గొన్నారు.

**దానం నాగేందర్‌కు మద్దతుగా భార్య అనిత ప్రచారం**

బంజారాహిల్స్,నవంబర్ 24: ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌తో పాటు ఆయన సతీమణి దానం అనిత పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరుతున్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.